# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 341 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శుక్రవారం.11.04.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజిక వకవర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## రూ.2కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌దే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

రూ. 2కే కిలో బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్‌దేనని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రారంభోత్సవంలో సీఎం మాట్లాడుతూ. ఐటీ అనగానే సీఎం చంద్రబాబు గుర్తుకొస్తారు, ఆరోగ్యశ్రీ అంటే వైఎస్ఆర్ గుర్తుకొస్తారని అన్నారు. ఉద్యమాన్ని తమ బ్రాండ్‌గా కొందరు చెప్పుకుంటూ తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రతి సీఎంకుఓ బ్రాండ్‌ఉందితన బ్రాండ్‌యంగ్‌ఇండియా అని హర్షం వ్యక్తం చేశారు.


## మార్క్ ఆరోగ్యం మెరుగుపడింది పవన్ కళ్యాణ్



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పవన్ కళ్యాణ్ మంగళవారం సింగపూర్ వెళ్లారు. తాజాగా మార్క్ ఆరోగ్యంపై స్పందించారు. ప్రస్తుతం మార్క్ కోలుకున్నాడని, ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అలాగే తన కుమారుడు కోలుకోవాలని పూజలు చేసి ప్రార్థించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్సీ వర్గీకరణకు తెలంగాణ గవర్నర్ ఆమోదం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఎస్సీల్లోని 59 ఉపకులాల్ని మూడు గ్రూపులుగా విభజించి, 15శాతం రిజర్వేషన్లు కల్పించేలా రూపొందించిన ఈ బిల్లుకు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో త్వరలోనే గెజిట్ రానుంది. దీంతో ఇకపై విడుదలయ్యే అన్ని ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్లు, విద్యా సంస్థల ప్రవేశాల్లో వర్గీకరణ అమలు కానుంది. కాగా ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా మాదిగలు పోరాడుతున్నారు.

## ట్రంప్‌నకు మాంద్యం గుబులు

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ఉన్నట్టుండి ప్రపంచ దేశాలపై వేస్తున్న సుంకాలను మూడు నెలల పాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఈ విరామానికి ప్రధాన కారణం ఆ దేశం మాంద్యం భారిన పడనుందనే నివేదికలే. దీనికి తోడు సుంకాలను ఆపాలని పెట్టుబడిదారుల ఒత్తిడి పని చేసిందని రిపోర్టులు వస్తోన్నాయి. ట్రంప్ అధిక టారిఫ్‌లు ఈ నెల 9 నుంచే అమల్లోకి రావాల్సి ఉంది. చివరి నిమిషంలో ట్రంప్ వీటిని తాత్కాలికంగా నిలిపివేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 46 దేశాలు, యూరోపియన్ యూనియన్‌పై సుంకాలు విధించిన తర్వాత, గ్లోబల్ మార్కెట్లలో నెలకొన్న గందరగోళం, మాంద్యం ముప్పు కారణంగా ట్రంప్ తన నిర్ణయంపై వెనక్కి తగ్గారని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. ఎవరెన్ని చెప్పినా వెనక్కు తగ్గనని చెప్పిన ట్రంప్, చివరి నిమిషంలో టారిఫ్‌లకు బ్రేక్ వేయడం విశేషం. చైనా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాన్ని మాత్రం 125 శాతం నుంచి 145 శాతానికి పెంచుతున్నట్లు ట్రంప్ గురువారం ప్రకటించడం ఆందోళనకరం.

## చంద్రబాబు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు

**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఇది ప్రతీ పోలీస్ సిబ్బందికి అత్యంత ముఖ్యమైనదని, ఎన్నికల మేనిఫెస్టోలోనే పోలీస్ స్కూల్ అంశాన్ని పొందుపరిచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా, మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సారథ్యంలో దేశంలో యూనివర్సిటీల పునాదులు పడ్డాయని, నెహ్రూ దార్శనికతతోనే మన దేశం ప్రపంచ దేశాలతో పోటీ పడే స్థాయికి చేరిందన్నారు. దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధానులు, ముఖ్యమంత్రులు అయ్యారని, కానీ అందులో కొద్ది మంది మాత్రమే చరిత్రలో గుర్తుండిపోయారని అన్నారు.

చంద్రబాబు ఒక బ్రాండ్...

ఆ కొద్దిమంది తీసుకున్న నిర్ణయాలు చరిత్రను మలుపు తిప్పాయని, ముఖ్యమంత్రుల్లో ఒక్కొక్కరికి ఒక్కో బ్రాండ్ ఉందని చెప్పుకుంటున్నారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ. 2 కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతీ పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారని, హైదరాబాద్‌లో ఐటీని అభివృద్ధి చేసి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారని ముఖ్యమంత్రి కొనియాడారు. రైతు బాంధవుడిగా ప్రజలు వైఎస్‌ను గుర్తుంచుకుంటారని, అలాగే ఇవాళ తాను క్రియేట్ చేసిన తన బ్రాండ్ 'యంగ్ ఇండియా' మహాత్ముడి స్ఫూర్తితో యంగ్ ఇండియా బ్రాండ్‌ను తెలంగాణలో క్రియేట్ చేసుకున్నామని అన్నారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందని, అందుకే ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ అనేది మా బ్రాండ్ అని, నిరుద్యోగుల్లో సాంకేతిక నైపుణ్యంలో శిక్షణ అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు.

దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీ.




ఆనంద్ మహేంద్రను యూనివర్సిటీకి చైర్ పర్సన్‌గా నియమించుకున్నామని, ఇవాళ యూనివర్సిటీలో చేరిన ప్రతీ విద్యార్థికి ఉద్యోగ భద్రత ఉందని, దేశంలోనే ది బెస్ట్ యూనివర్సిటీగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. వచ్చే ఒలంపిక్స్ లక్ష్యంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీని ఏర్పాటు చేసుకోబోతున్నామని చెప్పారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల విస్తీర్ణంలో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకోకపోవడంతో విద్యార్థుల సంఖ్య తగ్గుతుతోందన్నారు. ఒకటో తరగతి నుంచి ఉన్న ప్రభుత్వ స్కూల్స్ విధానంలో మార్పులు తీసుకొచ్చి%ా% ప్రీ-స్కూల్ విధానాన్ని తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సైనిక్ స్కూల్‌కు ధీటుగా పోలీస్ స్కూల్‌ను తీర్చి దిద్దాలని.. ఇందుకు కావాల్సిన నిధులు ప్రభుత్వం ఇవ్వడానికి సిద్ధంగా ఉందని సీఎం స్పష్టం చేశారు. పోలీస్ స్కూల్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతని.. సామాజిక బాధ్యతగా ప్రైవేటు కంపెనీలు పోలీస్ స్కూల్‌కు ఆర్థిక సాయం అందించాలని కోరారు. పోలీస్ స్కూల్ కోసం రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్ క్రియేట్ చేసుకోవాలని.. ఇందుకు అవసరమైన అనుమతులు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## తెలంగాణ రాష్టానికి భారీ హెచ్చరిక

**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**


తెలంగాణకు భూకంప హెచ్చరిక భయాందోళనకు గురిచేస్తోంది. రామగుండంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భూకంప తీవ్రత గట్టిగా ఉంటుందని చెబుతున్నారు. ఆ భూకంప తీవ్రత హైదరాబాద్, అలాగే అమరావతి వరకు కూడా ఉంటుందని అంటున్నారు. తెలంగాణకు భూకంపం వచ్చే అవకాశం ఉందని ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ అనే సంస్థ స్పష్టం చేసింది. తమ పరిశోధనల ఆధారంగా తెలంగాణలో రామగుండం సమీపంలో భారీ భూకంపం సంభవించి అవకాశం ఉందని.. ఆ ప్రకంపనలు హైదరాబాద్, వరంగల్, అమరావతి వరకు చేరే అవకాశం ఉందని అందులో పేర్కొంది. అయితే ఎర్త్‌క్వేక్ రీసర్చ్ అండ్ అనాలసిస్ సంస్థ భూకంపం సూచనలను ఎవరూ కూడా ధృవీకరించని పరిస్థితి. ప్రభుత్వ వర్గాలు గానీ, శాస్త్రీయ సంస్థలు ఎవరూ ధృవీకరించడం లేదు. భూకంపాలను కచ్చితంగా ముందస్తుగా అంచనా వేయడం ప్రస్తుతం శాస్త్రీయంగా సాధ్యం కాదని, ఇలాంటి సూచనలు తరచుగా నిర్ధారణకు నోచుకోవని అధికారులు చెబుతున్న మాట. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు పెసిఫిక్ జోన్ రెండు, మూడులో ఉన్నాయి. ఇవి తక్కువ నుంచి మోస్తారు భూకంప ప్రమాదాన్ని మాత్రమే సూచిస్తాయి. గతంలో ఈ ప్రాంతంలో కొన్ని చిన్న చిన్న భూకంపాలు సంభవించాయి. అవి ఏమాత్రం నష్టం కలిగించలేదు. రామగుండం పరిసర ప్రాంతాల్లో భారీ భూకంపం సంభవించే అవకాశం ఉందని అధికారిక సమాచారం. అయితే భూకంపాల విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదే. కానీ నిర్ధారణలేని సమాచారంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఐఎండీకి సంబంధించిన అధికారులు చెబుతున్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో గతంలో చిన్న నుంచి మోస్తారు తీవ్రత గల భూకంపాలు చోటు చేసుకున్న





విషయం తెలిసిందే. అయితే ఎర్త్‌క్వేక్ వెబ్ సైట్ మాత్రం రామగుండం సమీపంలో భూకంప ప్రమాదం వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో భూకంపాల రికార్డు కూడా పెద్దగా లేదు. కొద్ది సందర్భాల్లో స్వల్ప భూకంపాలు ప్రజలను భయాందోళనకు గురిచేశాయి. 1969 ప్రకాశం జిల్లా ఒంగోలు ప్రాంతంలో 5.1 తీవ్రత గల భూకంపం వచ్చింది. అది అప్పట్లో రాష్ట్రాన్ని బాగా ఊపేసిందని చెప్పొచ్చు. ఆ తరువాత 1998లో తెలంగాణ రాష్ట్రంలోని ఆదిలాబాద్ జిల్లా 4.5 తీవ్రతతో ప్రకంపనలు నమోదు అయ్యాయి. అలాగే హైదరాబాద్‌లో 1984, 1999, 2013లో చిన్న భూకంపాలు మాత్రమే సంభవించగా... ప్రజలు ఒక్కసారిగా భయపడిపోయారు. కానీ ఎలాంటి ఆస్తి నష్టం కూడా సంభవించలేదు. అలాగే శ్రీశైలం డ్యాం పరిసరాల్లో కొన్ని సందర్భాల్లో భూమి కంపించినట్లు రికార్డు అయ్యాయి. అయితే భూకంపాల రాకను కచ్చితంగా అంచనాలు వేయడం ఇప్పటికీ శాస్త్రీయంగా సాధ్యం కాదు కాబట్టి భద్రతా చర్యలు తీసుకోవడం మంచిది. తెలుగు రాష్ట్రాల్లో భారీ భూకంపాలు సంభవించనప్పటికీ ప్రకృతి ఎప్పుడు ఎలా ఉంటుందో చెప్పడం కష్టం కాబట్టి అప్రమత్తంగా ఉండటం మంచిదన్నది అధికారుల మాట.







# హైదరాబాద్ టు అమరావతి గ్రీన్ ఫీల్డ్ హైవే కు గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వెంటనే డీపీఆర్ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వ హించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిటస్ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్ ల కు కేంద్రహోంశాఖ పంపించింది. తాజాగా అమరావతి, హైదరాబాద్ గ్రీన్ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపిం ది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.

# వేగంగా సికింద్రాబాద్ స్టేషన్ పునర్నిర్మాణ పనులు




**సికింద్రాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ పునర్నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పనులకు ఇబ్బంది తలెత్తకుండా 115రోజుల పాటు ఐదు ఫ్లాట్ ఫాంలను తాత్కాలికంగా మూసి వేయనున్నట్లు ద.మధ్య రైల్వే తెలిపింది. అదేవిధంగా ఈ నెల 15 నుంచి స్టేషన్ నుంచి వెళ్లే 120 రైళ్లను దశలవారీగా చర్లపల్లి టెర్మినల్, నాంపల్లి, కాచిగూడ మీదుగా దారి మళ్లించనున్నారు. పునర్నిర్మాణ పనుల రీత్యా 6నెలల పాటు రైళ్ల రాకపోకలకు అంతరాయం కలగనుంది.

# ఈరోజు నుండి భారతదేశం అంతటా వక్ఫ్ సవరణ చటం అమలోకి వస్తుంది



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

మోడీ ప్రభుత్వం వక్ఫ్ సవరణ చట్టాన్ని నోటిఫై చేసింది.

# 12న వైన్ షాపులు బంద్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

తెలంగాణలో శనివారం వైన్ షాపులు బంద్ కానున్నాయి. హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్, సికింద్రాబాద్ 12వ తేదీన వైన్ షాపులు మూసివేయాలని హైదరాబాద్ సీపీ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 12న ఉదయం 6 గంటల నుంచి ఏప్రిల్ 13న ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు బంద్ కానున్నాయి. అయితే స్టార్ హెూటళ్లలోని బార్లు, రిజిస్టర్డ్ క్లబ్‌లకు మాత్రం దీని నుంచి మినహాయింపు ఉండనుంది

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న హీరో కళ్యాణ రామ్ విజయశాంతి



**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా వస్తున్న లేటెస్ట్ మూవీ సన్నాఫ్ వైజయంతి. ఇందులో విజయశాంతి కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇందులో వీరిద్దరూ తల్లి, కొడుకులు గా కనిపిస్తున్న సంగతి తెలిసిందే. సాయి మంజ్రేకర్ హీరోయిన్. కొత్త డైరెక్టర్ ప్రదీప్ చిలుకూరి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా సాంగ్ రిలీజ్ చేశారు. ముచ్చటగా బంధాలే అంటూ తల్లి, కొడుకుల మధ్య ప్రేమను చూపిస్తూ ఆ సాంగ్ ఉంది. ఇందులో తల్లిని హీరో ఎం త బాగా చూసుకుంటాడు అనేది చూపించారు. పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ఉన్న వైజయంతికి కొడుకు ఇంట్లో పనులు, సేవలు చేస్తూ ఉండటం ఇందులో మనకు కనిపిస్తోంది. సెట్స్ అన్నీ రిచ్ గానే కనిపిస్తున్నాయి. విజువల్స్ కూడా చాలా స్టైలిష్ గా తీర్చిదిద్దారు. ఈ నెల 18న వస్తున్న ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. కల్యాణ్ రామ్ కు హిట్ పడి చాలా రోజులు అవుతోంది. ఈ సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలని చూస్తున్నారు. చాలా ఏళ్ల తర్వాత విజయ శాంతి మళ్లీ సినిమాలో కనిపిస్తోంది. దీంతో మూవీపై మంచి హైప్ వచ్చేసింది. త్వరలోనే ట్రైలర్ ను రిలీజ్ చేయబోతున్నారు. ఈరోజు కల్యాణ్ రామ్ రేణిగుంటకు వస్తుండ టంతో పెద్ద ఎత్తున అభిమానులు అక్కడకు చేరుకున్నారు. ఎన్టీఆర్, కల్యాణ్ రామ్ ఫ్లెక్సీలతో నింపేశారు. కాగా ఈరోజు ఉ దయం రేణిగుంటకు చేరుకున్న హీరో కళ్యాణ్ రామ్, ఎమ్మెల్సీ విజయశాంతి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. గురువారం ఉదయమే వీఐపీ విరామ దర్శన సమయంలో వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న మూవీ విజయం సాధించాలని వారు కోరుకున్నారు.

# ఈ నెల 24నుండి సెలవులు.. జూన్ 12న పునప్రారంభం




**హైదరాబాద్, ఏప్రిల్ 10 నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఈ నెల 24 నుంచి ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లకు వేసవి సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించిన తెలంగాణ విద్యాశాఖ. వేసవి సెలవులపై అధికారిక ప్రకటన విడుదల జారీ చేసిన విద్యాశాఖ జూన్ 12న పాఠశాలలు పున:ప్రారంభం అవుతాయని పేర్కొనగ. అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే షెడ్యూల్ను ఖరారు చేసినట్లు వెల్లడించింది.

# హెచ్ సి యు భూములు పరిశీలించేందుకు హైదరాబాద్ చేరుకున్న సుప్రీం కమిటీ




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

కంచ గచ్చిబౌలి లోని 400 ఎకరాల వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం విషయం తెలిసిందే దీనిపై క్షేత్ర స్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని సర్వోన్నత న్యాయస్థానం కమిటీకి ఆదేశాలు జారీ చేసింది వాస్తవ పరిస్థితులు అధ్యయనం చేసేందుకు నిన్న సాయంత్రం 7:45 గంటలకు ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న పర్యావరణ, అటవీ శాఖల సాధికారిక కమిటీ చైర్మన్ సిద్ధాంత దాస్, మరో ముగ్గురు సభ్యులు ఈరోజు ఉదయం 10 గంటలకు గచ్చిబౌలి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకోనున్న సుప్రీంకోర్టు పరిధిలోని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కంచె గచ్చిబౌలి భూముల్లో క్షేత్రస్థాయి పరిశీలన, వాస్తవ పరిస్థితుల అధ్యయనం, మధ్యాహ్నం 2 గంటలకు ప్రభుత్వ ఉన్నతాధికారులతో సమావేశం కానున్న కమిటీ.

# మూడు కేటగిరిలుగా సచివాలయాల విభజన

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అమరావతి బ్యూరో : గ్రామ, వార్డు సచివాలయాలను మూడు కేటగిరిలుగా విభజిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ గురువారం జీఓఎంఎస్ నెంబరు3ను విడుదల చేసింది. ఇక నుంచి సచివాలయాలను ఎ, బి, సి కేటగిరీలుగా విభజిస్తున్నట్లు అందులో పేర్కొంది. 2500లోపు జనాభా ఉన్న సచివాలయాలకు ఇద్దరు, 2501 నుంచి 3500 వరకు జనాభా ఉన్న సచివాలయాలకు ముగ్గురు సిబ్బందిని కేటాయించింది. అంతకంటే ఎక్కువ జనాభా ఉంటే నలుగురు సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలిపింది. వివిధ శాఖల కార్యదర్శులను ఆయా సచివాలయాలకు సర్దుబాటు చేయాలని నిర్ణయించింది. కార్యదర్శులకు సాధారణ విధులు కేటాయిస్తున్నట్లు తెలిపింది. గ్రామ వార్డు సచివాలయాల్లోని మల్టీపర్పస్ ఫంక్షనరీస్‌ను జనరల్ పర్పస్‌గానూ, టెక్నికల్ ఫంక్షనరీస్‌ను స్పెషిఫిక్ ఫంక్షనరీస్‌గానూ మార్పు చేశారు. ఉత్తర్వుల ప్రకారం ఆయా జిల్లాల కలెక్టర్లు సచివాలయ సిబ్బంది వివరాలను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

# లావుడియా విజయ హేమ నాయక్ ఉషోదయ కాలనీలో తుల్జా భవాని కార్యక్రమానికి హాజరైన ముఖ్య నాయకులు కార్పొరేటర్ జర్నలిస్ట్





హనుమకొండ జిల్లా ఏప్రిల్ 10నివాస్ న్యూస్ ప్రతినిధి:– గోర్ బంజారా లు జరుపుకునే పండగలలో ఒకటైన తుల్జా భవాని పండుగ ప్రతి గోర్ బంజారా కుటుంబంలో ప్రతి సంవత్సరం వైశాఖ జేష్ట మాసంలో జరుపుకుంటారు మొదటగా తుల్జా భవానిని పాలతో శుద్ధి చేసి సాయంత్రం సమయంలో ముక్కులు చెల్లించుకుంటారు మరియు రాత్రంతా జాగారం చేసి ఆటపాటలతో తుల్జా భవానిని కొలుస్తారు ఇందులో భాగంగా హన్మకొండలోని వడ్డేపల్లి శివారు ఉషోదయ కాలనీలోని లావుడియా విజయ హేమ నాయక్ ఇంట్లో ఈరోజు తుల్జా భవాని ఘనంగా జరుపుకున్నారు ఈ పండుగకు బంధువులు స్నేహితులను ఆహ్వానించి భోజనాలు వడ్డిస్తారు ఈ పండగ మన పూర్వీకుల నుండి సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు గోరు బంజారా లు జరుపుకునే పండుగలలో అతి ముఖ్యమైన మైనదిగా భావిస్తారు తుల్జా భవాని దేవాలయము మరాఠీ అనే భవాని దేవతకు అంకితం చేయబడిన హిందూ దేవాలయం ఇది భారతదేశంలోని మహారాష్ట్రలోని ఉస్మానాబాద్ జిల్లాలోని తుల్జాపూర్ లో ఉంది ఇది 51వ శక్తి పీఠాలలో ఒకటిగా పరిగణించబడుతుంది ఇది సోలాపూర్ నుండి 45 కిలోమీటర్ల దూరంలో ఉంది ఈ ఆలయానికి 11వ శతాబ్దం మరాఠీలోని బుద్ధ రుద్ర దేవాలయ నిర్మించిన ఆలయ పూజారి హక్కులను క్రమంగా మరాఠీ అయినా ది తుల్జా భవాని దేవిని వివిధ ప్రాంతాలలో తులజా త్వరిత ఏడుగురు అక్క చెల్లెల అవతారం పేర్లు తుల్జా మేరమా మరేమ అంబ కమలక్క అమలక అశోదర బలంగా ఈ ఏడుగురి లో ఒక అవతారంలో దూలంగా అని పిలుస్తారు ఈ దైవ కార్యక్రమానికి బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి ఎన్ నాయక్ గిరిజన సంఘాల ఐక్యవేదిక సమన్వయకర్త అధ్యక్షులు జాటోత్ కిషన్ నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకన్న నాయక్ ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్టు అసోసియేషన్ క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ లావుడియా పల్లవి రాజ నాయక్ లావుడియా రాము నాయక్ శారద బాయ్ లావుడియా వనిత గోవర్ధన్ రెండవ డివిజన్ కార్పొరేటర్ లావుడియా రవి నాయక్ రిటైర్డ్ ఎంఈఓ నారాయణ సింగ్ డాక్టర్ రామ్ లాల్ గవర్నమెంట్ పి పి రాజేశ్వరి బాలాజీ అజ్మేర ఆనంద రవి నాయక్ రజిత రాజన్న హెడ్మాస్టర్ లావుడియా లలిత కరణ్ మాలోత్ సునీత హనుమంతు వేణు కిరణ్ గుగులోతు వెంకన్న బిక్షం అమృనాయక్ మమత గణపతి వసంత చీమన్ నాయక్ సరిత గణపతి సునితా సునీల్ కవిత జైపాల్ సంధ్య సందీప్ కుమారి రాజు నాయక్ మమత సంతోష్ సీనియర్ జర్నలిస్ట్ భూక్య శ్రావణ్ కుమార్ వనిత రవి నాథ్ సుజాత గులాబ్ సింగ్ లత వెంకటేష్ భారతి చంద్రశేఖర్ భారతి ధరమ్ సింగ్ అఖిల రాహుల్ నాయక్ శృతి రవి సునీత రవి రజిత కిరణ్ మోహన్ నాయక్ రాజు నాయక్ బిల్డర్ సుమన్ నాయక్ బిక్షపతి మరియుకాలనీవాసులుఘనంగాపూజాకార్యక్రమంలో పాల్గొన్నారు

# మహనీయుల జయంతి మాసోత్సవాల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్..





**ఖమ్మ జిల్లా ఏప్రిల్ 10, నివాస్ న్యూస్ ప్రతినిధి:–**

ఖమ్మ జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ రోజు నుండి మహనీయుల జయంతి మాసోత్సవాలను పురస్కరించుకొని వీరనారిమణుల ఆశయ సాధన సమితి సభ్యుల ఆహ్వానం మేరకు ఈ రోజు అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ మహిళలు విద్యా చట్టాలు మరియు పరిష్కార మార్గాలు అనే అంశం పై సదస్సు స్థానిక జిల్లా పరిషత్ కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించారు అన్నారు. అలాగే మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి అని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ గాలి.వినోద్ కుమార్ , అతిథులుగా ఖమ్మం నగర ఉప మేయర్ ఫాతిమా జోహ్రా, సోషల్ యాక్టివిస్టు శ్రీకళ,రత్నా ,ఎస్ బీ ఐ టీ కళాశాల డైరెక్టర్ ధాత్రి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,భద్రూ, విజయా కుమారి,అడ్వకేట్ వెంకన్న పాల్గొన్నారు.

# ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంత రావుని కలిసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం జిల్లా ఏప్రిల్, 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:– ఖమ్మం మార్కెట్ నందు గల మార్కెట్ కమిటీ ప్రాంగణం లో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యారగర్ల.హనుమంత రావుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి దూర ప్రాంతాల నుండి వస్తున్న రైతులు పడుతున్న ఇబ్బందులు మరియు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్ళిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్. ఈ సందర్భంగా ఎండలకు మార్కెట్ కు వచ్చే రైతులకు పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు.వారితో పాటు ఖమ్మం మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్.లతీఫ్, ఎదులాపురం పురపాలక కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,నవీన్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు





# నేడు సీతారాముల కల్యాణం

ఒంటిమిట్ట :**నివాస్ న్యూస్ ప్రతినిధి** శ్రీసీతారామ కల్యాణోత్సవానికి ఒంటిమిట్ట సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. శుక్రవారం సాయంత్రం 6:30 నుండి రాత్రి 8:30 గంటల మధ్య నిర్వహించనున్న ఈ వేడుకను వీక్షించేందుకు ఇప్పటికే పెద్ద సంఖ్యలో యాత్రికులు ఒంటిమిట్ట చేరుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ పరిసరాలన్నీ విద్యుత్ దీపాలతో కళకళలాడుతున్నాయి. కల్యాణోత్సవ ఏర్పాట్లపై టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు అధికారులతో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారని తెలిపారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద ఉన్న 147 గ్యాలరీలలో 60 వేల మంది సౌకర్యవంతంగా కూర్చుని వీక్షించేందుకు ఏర్పాటు చేశామన్నారు. తలంబ్రాల పంపిణీ కోసం తొలిసారిగా ప్రత్యేకంగా 28 కౌంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కల్యాణోత్సవానికి విచ్చేసే ప్రతి ఒక్కరికి ముత్యాల తలంబ్రాలు, శ్రీవారి లడ్డూ ప్రసాదం, కంకణం, అన్నప్రసాదాలు



అందించేలా పటిష్ట ఏర్పాట్లు చేపట్టామన్నారు.

మోహినీ రూపంలో శ్రీరాముడు

ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు రాములవారిని మోహినీ రూపంలో అలంకరించారు. కేరళ డ్రమ్స్, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఊరేగింపు కోలాహలంగా సాగింది. వాహన సేవలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్ బాబు, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ పాల్గొన్నారు.


# బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌కు మాతృ వియోగం



**బోధన్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

తెలంగాణ బోధన్ మాజీ ఎమ్మెల్యే, బి ఆర్ ఎస్ నేత షకీల్ తల్లి కన్నుమూశారు. ఇటీవల అనారోగ్యానికి గురైన ఆమెను ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో మృతి చెందింది. షకీల్ తల్లి మృతి విషయం తెలిసిన పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. గురువారం అచన్ పల్లిలో అంత్యక్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు.

# కువైట్‌లో కాకినాడ మహిళపై దారుణం యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్చిన యజమానులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

రెండు నెలల క్రితం కువైట్ వెళ్లిన కాకాడ లక్ష్మి వేతనంగా 150 దీనార్లకు బదులు 100 దీనార్లు ఇచ్చిన యజమానులు ప్రశ్నించినందుకు యాసిడ్ పోసి పిచ్చాసుపత్రిలో చేర్చిన వైనం లక్ష్మిని వెనక్కి తీసుకురావాలని కోరుతున్న కుటుంబ సభ్యులు భర్త మరణించడంతో జీవనోపాధి కోసం కువైట్ వెళ్లిన ఓ మహిళ యజమానుల చేతిలో యాసిడ్ దాడికి గురైంది. ఆసుపత్రి సిబ్బంది ఫోన్ ద్వారా బాధిత కుటుంబానికి సమాచారం ఇవ్వడంతో విషయం వెలుగులోకి వచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం పొన్నాడకు చెందిన కాకాడ లక్ష్మి భర్త మృతి చెందాడు. దీంతో పొట్ట కూటి కోసం కువైట్ వెళ్లాలని నిర్ణయించుకుంది. ఈ క్రమంలో రెండు నెలల క్రితం వైఎస్సార్ జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిచేస్తే 150 దీనార్లను వేతనంగా ఇస్తారని ఒప్పందం కుదిరింది. అయితే, ఉద్యోగంలో చేరిన తర్వాత 100 దీనార్లు మాత్రమే ఇవ్వడంతో యజమానులను లక్ష్మి ప్రశ్నించింది. దీంతో వారు కోపంతో లక్ష్మిపై యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్పించారు. పది రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. దీంతో వారు ఆమెతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. అలాగే, కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు. కాగా, లక్ష్మి పాస్‌పోర్టు యజమానుల వద్ద ఉండిపోవడంతో, తమపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుంటేనే దానిని తిరిగి ఇస్తామని వేధిస్తున్నట్టు లక్ష్మి తెలిపింది. దీంతో ఏం చేయాలో తెలియక ఆసుపత్రిలోనే మగ్గిపోతోంది. లక్ష్మిని కువైట్‌కు పంపిన ఏజెంట్‌ను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మిని ఆదుకోవాలని కోరుతున్నారు.

# ఈ నెల 17 న జేఈఈ మెయిన్ ఫలితాలు



**హైదరాబాద్ నివాస్ న్యూస్. ఏప్రిల్ 10**

జేఈఈ మెయిన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకా నున్నాయి. సెషన్-2 పేపర్- 1బీఈ, బీటెక్ పరీక్షలు మంగళవారంతో ముగి యగా, పేపర్-2,బీఆర్క్, బీ ప్లానింగ్‌పరీక్ష బుధవారంతో ముగిసింది. మొదటి సెషన్ ఫలితాలు ఫిబ్రవరిలో విడుదల కాగా, రెండో సెషన్ ఫలితాలు ఈ నెల 17న విడుదలకాను న్నాయి. అదే రోజు నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ రిజిస్ట్రేషన్ ప్రారంభమవుతుంది. మే 18న జేఈఈ అడ్వాన్స్ డ్ పరీక్షలు నిర్వహించను న్నారు. ఈ పరీక్షలకు 2.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంది.

# డిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు..రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే..మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..



**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**

డిల్లీ పార్టీలతో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని,రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఈ నెల హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభ సందర్భంగా గురువారం ఆత్మకూరు మండలం అగ్రంపాడ్ గ్రామంలోని జి.ఆర్.ఎస్ గార్డెన్స్ లో ఆత్మకూరు మరియు దామెర మండలాల బిఆర్ఎస్ కార్యకర్తలతో ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రజతోత్సవ మహాసభ వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు.అనంతరం చల్లా ధర్మారెడ్డి గారు మాట్లాడుతూ...25 ఏళ్ల రజతోత్సవ గులాబీ పండుగకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 27న ప్రతి గ్రామంలో ఒక పండుగలా జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి సభకు తరలిరావాలని తెలిపారు.పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త ఒక సైనిడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడే వారికి పార్టీ అండగా ఎల్లప్పుడూ ఉ ంటుందన్నారు.మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపైన ఉందన్నారు.రానున్న రోజుల్లో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో సత్తా చాటాలని కోరారు.బిఆర్ఎస్ పార్టీలో పదవులు అనుభవించి పార్టీకి మోసం చేసి పార్టీ మారినవారిని ఎట్టిపరిస్థితుల్లో తీసుకునేది లేదు.ఇప్పుడున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలి.అధికార పార్టీ నాయకులకు,పోలీసుల అక్రమ కేసులకు భయపడేది లేదన్నారు. భారత దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు అందచేసిన ఘనత కేసీఆర్ ది.కేసీఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెస్తే నేడు కాంగ్రెస్ నాయకులు అనుభవిస్తున్న పదవులు కేసీఆర్ వల్ల వచ్చినవి కాదా..కేసీఆర్,కేటీఆర్ సహకారంతో దేశానికే తలమానికంగా నేడు నిలిచిన కాకతీయ మెగా వస్త్ర పరిశ్రమను స్థాపించుకున్నాం.నేడు అందులో పనిచేస్తున్న పేద కార్మికులను తొలగించి కాంగ్రెస్ కార్యకర్తలకు పెడుతున్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం వల్ల రాష్ట్ర ప్రజలు,రైతులు తీవ్ర స్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ పతనం ఖాయం.ఆ సభ పేరు వింటేనే ఇతర పార్టీలకు వణుకు పడుతున్నది.అందుకే అధికారంలో ఉన్న కాంగ్రెస్ మీటింగ్ జరగనివ్వద్దని కుట్రలు చేస్తున్నది.ఎవరెన్ని కుట్రలు చేసిన సభ నిర్వహణను ఆపలేరు.తెలంగాణ దళం..తెలంగాణ గళం..తెలంగాణ బలం..బలగం బిఆర్ఎస్ పార్టీ ఒక్కటే.అందుకే రజతోత్సవ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మరియు దామెర మండలాల మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ మండల0గ్రామ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండటమే సొసైటీ పాలకవర్గం ధ్యేయం



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

రైతులకు అందుబాటులో వుండి,వారికి సేవ చేయడమే ధ్యేయంగా పాల్వంచ సొసైటీ పాలకవర్గం పనిచేస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్,డీసీఎంఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గం సభ్యులు,వ్యవసాయ శాఖాధికారులతో కలిసి సన్నాహక సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్వాల మాట్లాడుతూ రైతుల నుండి యాసంగి ధాన్యం కొనుగోలుకు పాల్వంచ సొసైటీ ద్వారా 5 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని,రైతులు 17 తేమ శాతం మించకుండా కేంద్రానికి తీసుకురావాలన్నారు.ఆధార్,బ్యాంకు ఖాతా బుక్, భూమికి సంబందించిన పత్రాలు తీసుకురావాలన్నారు. గత వారం రోజులుగా వర్షాలు కురుస్తున్నాయని, వ్యవసాయ శాఖాధికారులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి,వడ్డీ రాయితీని పొందాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమాల్లో మండల వ్యవసాయ శాఖాధికారి పి.శంభోశంకర్, సొసైటీ వైస్ చైర్మన్ కాంపెల్లి కనకేష్, డైరెక్టర్లు బుడగం రామ్ మోహనరావు, కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, జరబన సీతారాంబాబు, మైనేని వెంకటేశ్వరరావు, సామా జనార్ధన రెడ్డి, నిమ్మల సువర్ణ, ఏ.ఈ.ఓ.లు సత్యం, సుజాత, శాంతి, సొసైటీ సీఈవో జి. లక్ష్మీనారాయణ, సురేందర్ రెడ్డి,లక్ష్మి, శోభారాణి తదితరులుహొపాల్గొన్నారు.

# వరంగల్ ఎంపీ కడియం కావ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి వీరమ్మ గోపి సింగ్



**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

వరంగల్ జిల్లా హనుమకొండ ఎంపీ క్యాంప్ ఆఫీస్ లో మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పిటిసి గుగులోత్ వీరమ్మ గోపి సింగ్ మరియు సీనియర్ జర్నలిస్ట్ భూక్య జంప శ్రవణ్ కుమార్ మహిళా నాయకురాలు మొదలైన వారు పాల్గొని కడియంకావ్య ఎంపీకి శాలువాబొకేలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినమాజీ జెడ్పిటిసిగుగులోతు వీరమ్మ గోపి సింగ్ ముఖ్య నాయకులు

# పెండింగ్ బిల్లులు చెల్లించండి: మాజీ సర్పంచ్ ల సంఘం డిమాండ్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్లు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లే కార్డులతో మోకాళ్లపై కూర్చుని నిరసన తెలిపారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాద య్యగౌడ్ మాట్లాడుతూ. పెండింగ్ బిల్లులు రాక సర్పంచ్లు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఈ రోజు, రేపు అంటూ బిల్లుల విడుదలలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిల్లులు విడుదల చేయకపోగా రేవంత్ ప్రభుత్వం మాజీ సర్పంచ్లపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని దుయ్యబట్టారు. పెండింగ్ బిల్లుల కోసం సీఎంతోపాటు మంత్రులు, ఎమ్మెల్యేలను కలిసినా ఫలితం కానరావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులను విడుదల చేసేంత వరకు ప్రతీ రోజు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూనే ఉ ంటామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లో సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లయ్య, కార్యదర్శి, నాయకులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి!




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

సైనిక పాఠశాలల తరహాలో పోలీసుల పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవులలో తొలి స్కూల్ ను సీఎం రేవంత్ రెడ్డి గురువారం ఉదయం ప్రారంభించారు. విద్యాసంస్థ ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ ఉన్నతాధి కారులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం రేవంత్ రెడ్డి స్కూల్ లో ఏర్పాట్లను పరిశీలించారు.

50శాతం సీట్లు పోలీసు పిల్లలకే..

ఈ స్కూల్ లో అమరులైన పోలీసుల పిల్లలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఆ తరువాత సర్వీసులో ఉన్న కానిస్టేబుల్ నుంచి ఐపీఎస్ ల కుటుంబాల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయించారు. మరో 50శాతం సీట్లు స్థానికులకు కేటాయించారు. ఓపెన్ కేటగిరీ విధానంలో సీట్లు అందుబాటులో ఉంటాయి. 1 నుంచి 5 తరగతుల్లో అడ్మిషన్ల కోసం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ (వైఐపీఎస్) వెబ్‌సైట్‌లో అప్లయ్ చేసుకోవచ్చు. ప్రతి క్లాసులో 40 సీట్లు ఉంటాయి. 5 తరగతుల్లో కలిపి మొత్తం 200 సీట్లు ఉంటాయి. అందులో 100 సీట్లు పోలీసు సిబ్బంది పిల్లలకు ఉంటాయి. మిగతావి ఇతర పిల్లలకు కేటాయించారు. సైనిక పాఠశాలల తరహాలో పోలీసుల పిల్లలకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యంగ్ ఇండియా పోలీసు స్కూల్ ప్రాజెక్టును తీసుకొచ్చింది. అంతర్జాతీయ ప్రమాణాల తో ఈ స్కూల్ లో విద్యా బోధన ఉంటుందని తెలుస్తోంది. అయితే, ఈ స్కూల్ లో ఫీజులు రీజనబుల్ గా ఉంటాయి. అంతర్జాతీయ స్థాయి విద్య, సీబీఎస్సీ సిలబస్ ఉంటాయి. క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తారు.

# రేపే ఒంటిమిట్ట కోదండ రామయ్య కల్యాణోత్సవం



**అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

ఒంటిమిట్టలో రమణీ యంగా కోదండరామయ్య వార్షిక బ్రహ్మోత్సవాలు సాగుతున్నాయి.. ఐదవ రోజు ఉదయం మోహిని అలంకారంలో సీతారామ లక్ష్మణులు విహరించారు.. స్వామి అమ్మవార్లకు పుష్ప మాలికలు, స్వర్ణాభర ణాలతో అలంకరించారు పండితులు.. మంగళ వాయిద్యాల నడుమ పురవీధుల్లో కోలాహలంగా జగదభి రామయ్య వాహన సేవ నిర్వహించారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.. అయితే, రేపు ఒంటిమిట్ట కోదండ రాముని కళ్యాణోత్సవం జరగనుంది.. సాయంత్రం 6:30 నుంచి రాత్రి 9:30 మధ్య పండు వెన్నెలలో పౌర్ణమి రోజున రాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు.. సీతారాముల కల్యాణో త్సవానికి సర్వం సిద్ధం చేసింది టీటీడీ.. భక్తులకు పంపిణీ చేయడానికి లక్ష ముత్యాల తలంబ్రాలు ప్యాకెట్లు సిద్ధం చేశారు.. ఇక, రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కడపకు రానున్నారు.. రేపు ఒంటిమిట్ట కోదండ రామా లయం కల్యాణోత్సవంలో పాల్గొననున్నారు ఏపీ సీఎం.. ప్రభుత్వం తరఫున రాములవారికి పట్టు వస్త్రా లు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు.. రాత్రికి ఒంటిమిట్టలోని టీటీడీ గెస్ట్ హౌస్ లో బస చేయనున్నారు సీఎం చంద్రబాబు.. 12వ తేదీన తిరిగి కడప ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ బయలుదేరి వెళ్లనున్నారు.. కాగా, ఒంటిమిట్ట శ్రీ కోదండ రాముని బ్రహ్మోత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.. రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయంలో ఈ నెల 7వ తేదీ నుంచి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ రామనవమి, హనుమత్సే వ, ఈ రోజు గరుడసేవ, రేపు సాయంత్రం 6.30 నుంచి రాత్రి 9.30 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణం అత్యంత వైభవంగా జరుగనుంది. ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టు వస్త్రాలతో పాటు ముత్యాల తలంబ్రాలను స్వామివారికి సమర్పించ నున్నారు. అనంతరం గజ వాహన సేవ నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 12వ తేదీన రథోత్స వం నిర్వహిస్తారు. ఏప్రిల్ 14వ తేదీన ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజావ రోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. అలాగే, ఏప్రిల్ 15న సాయంత్రం 5.30 నుంచి రాత్రి 9 గంటల వరకు పుష్పయాగం వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది.

# గుడ్‌న్యూస్ హైదరాబాదీల ట్రాఫిక్ కష్టాలకు చెక్




**హైదరాబాద్ నిమాస్ న్యూస్. ఏప్రిల్ 10.**

హైదరాబాద్ నగర వాసులకు మరో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. సిటీలో ఎక్కడా లేని విధంగా రెండు ఫ్లైఓవర్లపై నుంచి దీన్ని చేపట్టారు. గచ్చిబౌలి ఓఆర్ఆర్ నుంచి కొండాపూర్ వరకు చేపడుతున్న ఫ్లైఓవర్ నిర్మాణం తుదిదశకు చేరుకుంది. ఐటీ కారిడార్‌లో ట్రాఫిక్‌కు చెక్ పెట్టేలా రూ.200 కోట్లతో నిర్మించిన ఈ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

శరవేగంగా పనులు

ఐటీ కారిడార్‌లో వాహనదారులకు త్వరలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి రానుంది. ఎస్ఆర్డీపీ ప్రాజెక్ట్ ద్వారా శిల్పా లేఅవుట్ ఫేజ్ 2 పనులు శరవేగంగా ముందుకు సాగుతున్నాయి. గచ్చిబౌలి అవుటర్ రింగ్ రోడ్డును మొదలుకుని కొండాపూర్ వరకు దాదాపు 1.2 కిలోమీటర్ల మేర చేపట్టిన ఫ్లైఓర్ నిర్మాణ పనులు దాదాపుగా 90 శాతం పూర్తి అయ్యాయి. వచ్చేనెలలో ఈ ఫ్లైఓవర్‌ను ప్రారంభించేందుకు ఇప్పటికే జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. 1.2 కిలోమీటర్ల మేర, 24 మీటర్ల వెడల్పుతో ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం జరుగుతోంది. రాత్రి, పగలు ఫ్లైఓవర్ పనులు జరుగుతున్నాయి. కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే ట్రాఫిక్‌కు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టొచ్చని జీహెచ్ఎంసీ అధికారులు చెబుతున్నారు.

ఫ్లైఓవర్ ప్రత్యేకత

ఈ ఫ్లైఓవర్ మల్టీలెవల్ ఫ్లైఓవర్. కింద రెండు ఫ్లైఓవర్లు ఉండగా.. దాని పైనుంచి మూడో ఫ్లైఓవర్‌ను నిర్మించారు. గతంలో ఉన్న గచ్చిబౌలి జంక్షన్ ఫ్లైఓవర్ కింద ఉండగా.. దాని మీద శిల్పా లేఅవుట్ ఫేజ్ 1 ఫ్లైఓవర్ ఉంటుంది. దానిపై ఫేజ్ 2 ఫ్లైఓవర్‌ను కొత్తగా నిర్మించారు. ఈ ప్రాజెక్టును అత్యాధునికమైన టెక్నాలజీని ఉపయోగించి ఇంజనీరింగ్ నిపుణులు ఈ ఫ్లైఓవర్‌ను నిర్మించారు. ఔటర్ రింగ్‌రోడ్డు నుంచి వచ్చే వాహనాలు గచ్చిబౌలి జంక్షన్ వద్ద ట్రాఫిక్‌లో గంటల తరబడి నిరీక్షించాల్సి ఉంటుంది. అక్కడి నుంచి కొండాపూర్, హఫీజ్‌పేట్ మార్గాల్లో వెళ్లాల్సి ఉంటుంది. దీంతో ఈ కొత్త ఫ్లైఓవర్ అందుబాటులో వస్తే ఆ వాహనాలు అన్నీ ఈ ఫ్లైఓవర్ మీదుగా వెళ్లే అవకాశం ఉంటుంది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాజెక్టను ప్రారంభించి దాదాపు మూడేళ్లు అవుతున్నప్పటికీ పనుల్లో పురోగతి రాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ ఫ్లైఓవర్ పనులపై ప్రత్యేకంగా దృష్టిపెట్టింది. గడిచిన ఏడాది వ్యవధిలోనే ఈ ఫ్లైఓవర్ పనులు శరవేగంగా ముందుకు సాగాయి.

## మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
## -బిజెపి పార్టీ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి..



**హనుమకొండ జిల్లా ఏప్రిల్ 10 నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరంగల్ జిల్లా శాఖ నిర్వహించినటువంటి పార్టీ అభియాన్ కార్యక్రమాలకు 56 డివిజన్ కు ముఖ్యఅతిథిగా డివిజన్ అభియాన్ ప్రముఖ్ చల్లగుండ ప్రభాకర్ రెడ్డి మరియు నియోజకవర్గ కన్వీనర్ గుర్రాల చంద్రమౌళి, 56 డివిజన్ అధ్యక్షులు మందోటి మహేందర్ పటేల్ మరియు డివిజన్ కన్వీనర్ వేల్పుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కో కన్వీనర్స్ కోటగిరి నరేందర్, బొద్దు రెడ్డి సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జరిగిన మూడు అంశాలపైన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఒకటవ అంశం సంస్థ గతంగా బీజేపీ అభివృద్ధి, రెండవ అంశం భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన ప్రధాని నరేంద్ర మోడీ వికసిద్భారత్ లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రానున్న రోజుల్లో తెలంగాణలో అధికారం చేపట్టాలని లక్ష్యంతో పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. కార్యక్రమంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి తక్కలపల్లి అమృత రావు, కిసాన్ మోర్చా కార్యదర్శి కటకం రాజేష్, బూతు అధ్యక్షులు ముల్కనూర్ చంద్రమౌళి , కేసిరెడ్డి రామచంద్రారెడ్డి, గుగులోతూ హుస్సేన్ నాయక్, కటకం రాజేష్, చెరుకుపల్లి యోగేశ్వర్, గోపగాని సతీష్ , తంగాలపల్లి రామ్ చందర్, పేరాల కుమారస్వామి, కొత్తపల్లి చందు, వెంకట్రాజం మరియు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మ జ్యోతిరావు పూలే
### సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్..



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సామాజికవేత్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.నేటి 198 వ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుల,లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్యా అందించాలని విద్యా ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం,బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అని పేర్కొన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రిబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని తెలిపారు. సమాజ పునర్నిర్మాణానికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. విద్యా,ఉద్యోగ,ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలే కు నిజమైన నివాళులు అర్పించడం అని పేర్కొన్నారు.

## వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ ప్రజల్లో విద్వేషాల్ని రెచ్చగొడుతున్నారు'
## అమిత్‌షాకు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లేఖ



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

శ్రీ సత్యసాయి జిల్లా పాపిరెడ్డిపల్లి ఘటన నేపథ్యంలో అక్కడ భద్రతా వైఫల్యం జగన్ సృష్టించిన మరో డ్రామాగా జగన్ చేస్తున్న డ్రామాలు రాష్ట్ర ప్రజలతో పాటు, యావత్ జాతికీ తెలియాలని ఆయన తన అస్తిత్వం, రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్రలపై అవసరమైతే తగిన విచారణ జరిపించాలని అమిత్‌షాను కోరారు. బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న జగన్ ప్రజాస్వామ్యానికి హానికరంగా మారారని ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మండిపడ్డారు. పర్యటనల పేరుతో ప్రజల్లో విద్వేషాలు సృష్టించాలని చూస్తున్నారంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాశారు. వివేకా హత్య కేసు నుంచి కోడికత్తి, రాళ్లదాడి వరకూ అన్నీ క్రుటలే అని లేఖలో ప్రస్తావించారు. జగన్ కుటిల రాజకీయాలపై సమగ్ర విచారణ జరిపించాలని లేఖలో అమిత్‌షాను కోరారు.

## గుండెపోటుతో యువకుడు మృతి..

**నివాస్ న్యూస్ ప్రతినిధి** కారేపల్లి, ఏప్రిల్ 10 : ఖమ్మం జిల్లా సింగరేణి మండలం కారేపల్లికి చెందిన యువకుడు పిట్టల వెంకటేశ్ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించాడు. బాధితుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సంకల్పంతో అయ్యప్ప భక్త బృందం పేరుతో ఉన్న వాట్సాప్ గ్రూప్ సభ్యులు విరాళాలు సేకరించారు. మొత్తంగా వచ్చిన రూ. 11,700 నగదును మృతుడు తండ్రి బాలరాజుకు గురువారం అందించారు. ఇంటికి ఆసరాగా నిలుస్తున్న ఒక్కగానొక్క కొడుకు మరణించడంతో కుటుంబ సభ్యుల వేదన తీరనిది అయింది.

## ఖేడ్ లో ముగిసిన శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు



**నివాస్ న్యూస్ నారాయణఖేడ్**

నారాయణఖేడ్ పట్టణంలోని పురాతన రామ మందిరంలో శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాలు ముగిశాయి. గురువారం అఖండ హరినామ సప్తాహ కార్యక్రమం భజనలు ముగించారు. అంతర్గావ్ ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ కు, కీర్తన కారులకు మహిళలు కలశాలతో పాద పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మరాఠీ భజన మండలి కమిటీ అధ్యక్షుడు: ర్యకల్ వడ్ల. సుభాష్ మరియు రామాలయఆలయ కమిటీ నిర్వాహకులు, హనుమాన్లు, వివేకానంద, పాండు, ఆలయ ప్రధాన పురోహితులు, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## కృష్ణ మండల ఆలంపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం తెలంగాణ ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయ లక్ష్యం మరియు మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరిఆదేశాలమేరకు ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్న ఈ పథకాన్ని ఆలంపల్లి గ్రామ రేషన్ షాప్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించినఎమ్మార్వో వెంకటేష్ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ సర్ఫరాజ్ , మండల యువజన కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్ . ఇట్టి కార్యక్రమంలోగ్రామ రేషన్ డీలర్‌శివరాజు ,కాంగ్రెస్ నాయకులు మారెప్ప ,గౌరప్ప ,సౌరప్ప,సాకిరప్ప, బిసురేష్ , తేజ మరియు ఇతర పార్టీ నాయకులు , కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆందోల్ మండల్ నూతన తహసిల్దార్ ఉమాశంకర్.



**సంగారెడ్డి , ఏప్రిల్ 10,నివాస్ న్యూస్**

సిర్గాపూల్ మండల్ నుంచి బదిలీపై అందోల్ మండల్ నూతన తాసిల్దారుగా ఉమాశంకర్ తాసిల్దార్ ఉమాశంకర్ను జోగిపేట్ మైనార్టీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మర్యాదగాపురం గా కలిసి సల్వాతో సన్మానించడం జరిగింది.

## అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను మరియు ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలి బడే నాగజ్యోతి

### మాజీ జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందించిన ములుగు మాజీ జడ్పీఛ నాగజ్యోతి



**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

గురువారం రోజున ములుగు జిల్లా కలెక్టర్ టిఎస్ దివాకర్ ను కలిసి అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులను, మరియు ఇల్లు కోల్పోయిన నిరాశ్రయులైన వారిని ఆదుకోవాలని మాజీ జెడ్పీ చైర్మన్ నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బడే నాగజ్యోతి, మాట్లాడుతూ ములుగు జిల్లాలలో అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల చొప్పున అందించాలని అన్నారు. ఇల్లు కోల్పోయిన వారికి ఐదు లక్షల రూపాయలు తక్షణ ఆర్థిక సాయం అందించాలని వారిని కోరారు, మంగపేట మండలంలోని నరసింహసాగర్, తిమ్మంపేట, రమణక్కపేట , చుట్టుపక్కల ప్రాంతాలలో మిర్చి, తోటలు భారీగా దెబ్బ తినడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారని అధికారులు పంట నష్టం అంచనా వేసి సాయం అందించాలని అన్నారు,కన్నాయిగూడెం మండలంలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందించాలని అన్నారు. అదేవిధంగా గోవిందరావుపేట మండలంలోని పస్రా, బుసాపూర్, దుంపిల్ల గూడెం, కోట గడ్డ, రాంనగర్, చుట్టుపక్కల ప్రాంతాలలో మామిడి తోటలు, వరి పొలాలు, భారీగా పంట నష్టం జరిగిందని, అదేవిధంగా ఇల్లు కోల్పోయి నిరాశ్రయులైన వారికి తక్షణ సాయం అందించాలని కలెక్టర్ ని కోరారు.

## భద్రాచలం రాముని ఆశీర్వాదంతో రైతులకు న్యాయం
### సుప్రీం కోర్టు న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి



భద్రాచలం ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ ఏప్రిల్ 10

సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకుడు పిట్టా శ్రీనివాసరెడ్డి గురువారం ఉదయం భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేవస్థానం అభివృద్ధి కోసం రూ. 100 కోట్లు మంజూరు చేసినందుకు ఆయన కేంద్ర ప్రభుత్వం భక్తి, శ్రద్ధల పట్ల చూపుతున్న అంకితభావాన్ని ప్రశంసించారు.

రైతుల సమస్యలపై ప్రత్యేక పూజలు:

నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా చేయాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. సింజెంట, బేయర్, సి పి, హైటెక్ వంటి బహుళజాతీయ కంపెనీలు మరియు వాటి దళారులపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి జైలుకు తరలించాలని, ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని భగవంతుడిని ప్రార్థించారు.

ప్రధాని మోదీకి విజ్ఞప్తి

దేశవ్యాప్తంగా నష్టపోయిన రైతులకు న్యాయం జరిగేలా, బహుళజాతీయ కంపెనీలతో చర్చించి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ని, కోరారు. రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వ వ్యవస్థలు స్పందించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

అమెరికాలో భారతీయులకు ఉద్యోగ భద్రత కోరుతూ పూజలు:

అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న ఆవేశపూరిత నిర్ణయాలతో భారతీయులకు అన్యాయం జరగకుండా కాపాడాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలనే ఆశయంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బాధిత కుటుంబాలకు సంఘీభావం

రైతుల మరణాలపై సానుభూతి తెలియజేయలేని నాయకులకు బుద్ధి ప్రసాదించమని భగవంతుడిని ప్రార్థించారు. ప్రధానమంత్రి మోదీ ఆదేశాలతో ఎస్.టి కమిషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ చిరుతపల్లి గ్రామాన్ని సందర్శించి బాధితులను ఆదుకోవాలని హామీ ఇచ్చిన విషయాన్ని వెల్లడించారు.

వినతిపత్రం లో వివరాలు:

నకిలీ విత్తనాల స్కాం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని, వీరికి న్యాయం చేయాలని కోరుతూ తన వినతిపత్రంలో వివరించారు.

## బీజేపీకి రేవంత్ సహకారం. ఎంపీ అరవింద్ సంచలన కామెంట్స్.

### తెలంగాణలో బీజేపీని ఆపలేరని వ్యాఖ్య
### రేవంత్ రెడ్డిని చూస్తే స్కూల్ పాఠాలు గుర్తొస్తాయని వ్యంగ్యం
### కేటీఆర్ ఓ బచ్చా! కేసీఆర్ కంటే రేవంత్ రెడ్డి మహా డేంజరన్నఎంపి



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ సంచలన కామెంట్స్ చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారం రావడం అనేది తమ పార్టీ నేతల చేతుల్లోనే ఉందన్న ఆయన.. దీనికి రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. గురువారం నాడు మీడియాతో మాట్లాడిన ఎంపీ అరవింద్.. తెలంగాణ రాజకీయాలను చూస్తే తన చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకున్న పాఠం గుర్తుకు వస్తోందన్నారు. రేవంత్ రెడ్డి పద్ధతి, పనితీరు ఇన్‌స్టిట్యూషన్స్ ఆర్ నాట్ కరప్ట్ ఇండివిజువల్స్ కరప్ట్ అన్న విధంగా ఉందంటూ విమర్శలు గుప్పించారు. ఈ సూత్రం సీఎం రేవంత్ రెడ్డికి, తెలంగాణ బీజేపీకి సరిగ్గా వర్తిస్తుందన్నారు. తెలంగాణలో బీజేపీని అడ్డుకోవడం నీ వల్ల కాదు కదా.. నీ బాస్ రాహుల్ గాంధీ వల్ల కూడా కాదంటూ సీఎ రేవంత్ రెడ్డికి ఎంపీ అరవింద్ కౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో బీజేపీని అడుగు పెట్టనివ్వము అన్నంత ఈజీగా కాదన్నారు. తన రెండు అడుగులు చాలు.. తెలంగాణలో బీజేపీ ఉందని చెప్పడానికి అని వ్యాఖ్యానించారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాడమనే అంశం తమ పార్టీ నేతల చేతిలోనే ఉందన్న ఎంపీ.. ఇందుకు రేవంత్ రెడ్డి సహకారం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఉన్న దమ్ము ధైర్యం నీకు లేదా అంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఎంపీ ప్రశ్నించారు. నిన్ను జైల్లో వేసిన వారిని ఎందుకు జైలుకు పంపలేకపోతున్నావ్ అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు ముఖ్యమంత్రికి రోషం, పౌరుషం లేదంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పైనా ఎంపీ అరవింద్ విరుచుకుపడ్డారు. కేటీఆర్ ఓ బచ్చా అని.. అతను ఏం మాట్లాడుతాడో అతనికే తెలియదని వ్యాఖ్యానించారు. హెచ్‌సీయూ భూములన కబ్జా చేసిన బీజేపీ ఎంపీ ఎవరో దమ్ముంటే బయటపెట్టాలని కేటీఆర్‌కు ఎంపీ ధర్మపురి అరవింద్ సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి.. కేసీఆర్ కంటే అత్యంత ప్రమాదకారి అని.. హైదరాబాద్‌ను బేస్‌మెంట్‌త సహా కూల్చివేయడం ఖాయం అని వ్యాఖ్యానించారు.

## పీవీకే 5 ఇంక్లైన్‌లో ప్రమాదం.. కాంట్రాక్ట్ కార్మికుడికి గాయాలు

రామవరం, ఏప్రిల్ 10 :**నివాస్ న్యూస్ ప్రతినిధి** సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని పద్మావతిఖని (పీవీకే 5 ఇంక్లైన్) లో కంటిన్యూస్ మైనర్ ద్వారా బొగ్గు ఉత్పత్తి చేసేందుకు సింగరేణి యాజమాన్యం గ్యాన్వెల్ ద్వారా ఒప్పందం చేసుకుంది. బొగ్గును తీస్తున్న క్రమంలో బుధవారం నైట్ షిఫ్ట్ లో భాగంగా కాంట్రాక్ట్ కార్మికుడు జయపాల్ బకెట్ పంప్‌కు ఓస్ కలుపుకున్న సమయంలో తలపై బొగ్గు పెళ్ల పడడంతో తీవ్రగాయమైంది. విషయం బయటికి పోకుండా ఉండేందుకు గ్యాన్వెల్ కంపెనీ ప్రతినిధులు అతడిని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. తలకు గాయం కావడంతో నాలుగు కుట్లు పడినట్లు సమాచారం. బాధితుడిని ఎవరితోనూ మాట్లాడకుండా కంపెనీ ప్రతినిధులు పద్మావతి ఖని గెస్ట్ హౌస్ లో రూమ్ నెంబర్ 8లో ఉంచారు. గత నెలలో కూడా మదన్ అనే కాంట్రాక్ట్ కార్మికుడు నలుగురు కలిసి ఎత్తాల్సిన బకెట్ పంపును ఇద్దరు కార్మికులు లేపి పక్కన పెడుతున్న క్రమంలో అదుపుతప్పి అతని కాళ్లపై పడి తీవ్ర గాయం కావడంతో అతనికి శస్త్ర చికిత్స చేయాల్సి వచ్చింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. శక్తికి మించి భారం వేయడం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని కార్మికులు అంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని పనులు నుండి నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి ఆగడాలను తట్టుకోలేక కాంట్రాక్ట్ కార్మికుడు జిల్లా కలెక్టర్ ను కలిసి గ్రీవెన్స్ డే లో ఫిర్యాదు సైతం చేశాడు.


# మానవసేవే మాధవసేవ..

## ప్రజల సేవ చేయడంలో సంతృప్తి సామాజికవేత్త లగడపాటి రమేష్ సొంత ఖర్చులతో.. సేవా



వేసవికాలం వచ్చిందంటే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారు.. కానీ తరలిరాద తనే వసంతం తన దరికి చేరిన వనాల కోసం అని ఓ మహాకవి చెప్పిన విధంగారామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో వచ్చేవారికి దాహార్తి తీర్చడానికి మంచినీళ్ల టిన్నులు అందించడంలో వనాల కోసం వసంతం వచ్చినట్లుగా ఎల్లప్పుడూ సమాజ సేవలో కొవ్వొత్తిల కరిగిపోతు... ప్రతి పనిలోనూ సంతృప్తి ఉండాలని సహాయ గుణం గల వ్యక్తి సామాజికవేత్త, పర్యావరణ ప్రేమికుడు శ్రీనగర్ మాజీ ఉపసర్పంచ్ లగడపాటి రమేష్ చంద్. ఎందరో అనారోగ్యంతో ఇతర కారణాలతో ఆసుపత్రికి వచ్చేవారి దాహం తీర్చడానికి నీళ్ల ఏర్పాటు చేయకపోవడంతో స్పందించిన సామాజికవేత్త శ్రీనగర్ కాలనీ మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్ పెద్ద మనసుతో ఆయన అక్కడ కుండలు ఏర్పాటు చేయించారు. ఈ రెండు నెలలపాటు మినరల్ వాటర్ ను ఉచితంగా పోయిస్తున్నారు. రమేష్ స్పందన పట్ల పలువురు జిల్లా పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


# కరీంనగర్ లో జిలిటిన్ స్టిక్స్ కలకలం



**కరీంనగర్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

గంగాధర మండలం, మధురానగర్ సమీపంలో ఆర్టీసీ బస్సు – ఆటో ఢీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న జిలిటిన్ స్టిక్స్ బయటపడిన ఘటన కలకలం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం మధురానగర్ సమీపంలో గురువారం ఉదయం రోడ్డుప్రమాదం కలకలం రేపింది. కరీంనగర్ నుంచి జగిత్యాల వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఓ ఆటో ఢీకొట్టింది. ఈ ఢీకొట్టిన ఘటనలో ఆటో బోల్తాపడగా, అందులో అక్రమంగా తరలిస్తున్న రెండు కాటన్ బాక్సుల్లో ఉన్న జిలిటిన్ స్టిక్స్ బయటపడినట్లు తెలుస్తోంది. తన తప్పును దాచేందుకు ప్రయత్నించిన ఆటో డ్రైవర్, జిలిటిన్ స్టిక్స్ ఉన్న రెండు బాక్సులను పక్కనే ఉన్న మురికి కాలువలో పడేసి అక్కడినుంచి పారిపోయాడు. ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు జిలిటిన్ స్టిక్స్‌ను స్వాధీనం చేసుకుని విచారణ ప్రారంభించారు. ప్రయాణికులు తృటిలో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నామంటూ ఊపిరి పీల్చుకున్నారు. పూర్తి వివరాల కోసం దర్యాప్తు కొనసాగుతున్నది

# కంచె గచ్చిబౌలిలో పర్యటించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ



**హైదరాబాద్, నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

కంచ గచ్చిబౌలి భూముల్లో సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ పర్యటించింది. స్థలాన్ని పరిశీలించిన బృందం వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేసి ఆ నివేదికను సుప్రీంకోర్టుకు అందజేయనుంది దాన్నిబట్టి అత్యున్నత న్యాయస్థానం విచారణ కొనసాగించనుంది. ఆ భూములను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులతో పాటు సర్వత్రా నిరసనలు వ్యక్తం అయ్యాయి. చివరికి సుప్రీం కోర్టు జోక్యంతో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి.

# ఆర్‌టిఐ చట్టాన్ని నాశనం చేసే డిపిడిపి యాక్ట్

న్యూఢిల్లీ : డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ యాక్ట్ (డిపిడిపి)లోని సెక్షన్ 44(3) సమాచార హక్కు చట్టం (ఆర్‌టిఐ) ని నాశనం చేస్తుందని ప్రతిపక్ష ఇండియా బ్లాక్ విమర్శించింది. తక్షణమే దాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేసింది. ఇక్కడ గురువారం జరిగిన సంయుక్త మీడియా సమావేశంలో కాంగ్రెస్ నేత గౌరవ్ గగోరు, జాన్ బ్రిట్టాస్ (సిపిఎం), ఎంఎం అబ్దుల్లా (డిఎంకె), ప్రియాంక చతుర్వేది (శివసేన–యుబిటి), జావేద్ అలీ ఖాన్ (ఎస్‌పి), నావల్ కిషోర్(ఆర్‌జెడి) పాల్గొన్నారు. ఈ సమావేశంలో గగోరు మాట్లాడుతూ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో సహా ఇండియా బ్లాక్ పార్టీలకు చెందిన 120మందికి పైగా ఎంపీలు ఈ సెక్షన్‌ను రద్దు చేయాలని కోరుతూ సంయుక్త మెమొరాండంపై సంతకాలు చేశారన్నారు.

# భద్రాచలం పోలీస్ స్టేషన్‌పై ఏసీబీ దాడులు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

గ్రావెల్ తరలిస్తున్న లారీపై కేసు నమోదు చేయకుండా ?20 వేలు తీసుకుని లారీని వదిలేసిన సీఐ సీఐ రమేష్, గన్‌మెన్ రామారావుతో పాటు.. మరో వ్యక్తిని అరెస్ట్ చేసిన అవినీతి నిరోధక శాఖ అధికారులు


# భారత్ చేరిన లష్కర్ ఉగ్రవాది తహవూర్ రాణా



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించిన అమెరికా ప్రత్యేక విమానంలో తహవూర్ రాణాను భారత్‌కు తీసుకొచ్చిన అధికారులు. ముంబై దాడుల సూత్రధారి తహవూర్ రాణా. రాణా తరలింపునకు భారీ భద్రత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎన్.ఐ.ఏ.కార్యాలయానికి రాణా తరలింపు. బుల్లెట్ ప్రూఫ్ వెహికిల్లో సాయుధ బలగాలు, స్పెషల్ వెపన్స్ అండ్ టాక్టిక్స్ కమాండోల రక్షణతో ట్రాఫిక్ క్లియర్ రూట్లో కాన్వాయ్. ఏ రకమైన దాడినైనా తట్టుకునే 'మార్ఫ్ మ్యాన్' వాహనాన్ని దీనికి స్టాండ్బుగా ఉంచారు.

# పవన్ కళ్యాణ్ పైన కవిత కామెంట్స్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10**

జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పైన బి.ఆర్.ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత చేసిన వ్యాఖ్యలను జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకురాలు, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి సాయి శిరీష పొన్నూరు తీవ్రంగా ఖండించారు. లిక్కర్ కేసులో ఆరు నెలలకు పైగా జైలు లో ఉండి, దేశ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర పరువును తీసిన కవిత మాట్లాడడం చాలా హాస్యపదం అని అన్నారు. పవన్ కళ్యాణ్ సీరియస్ పొలిటీషియన్ కాదు అని డిప్యూటీ సీఎం గా అనుకోకుండా అయ్యారని అన్న వ్యాఖ్యలకు మతి శిరీష స్పందిస్తూ పవన్ కళ్యాణ్ ప్రజల బలంతో ఉపముఖ్యమంత్రి అయ్యారని, ఆవిడల వల్ల నాన్న ముఖ్యమంత్రి కాదు, ఓడిపోతే మేనేజ్మెంట్ కోటలో ఎం.ఎల్.సి అవ్వలేదనీ అన్నారు. పవన్ కళ్యాణ్ పైన చేసిన బే షరతుగా వెన్నకి తీసుకోవాలని మతి శిరీష డిమాండ్ చేశారు.

# ఓ బహుజన బిడ్డా – మేలుకో! – చుంచు కుమార్

**బుద్ధి ఉన్నా బానిసత్వం,**
**బలం ఉన్నా భయమే గానం!**
**చదివినా వెలగని చిరునవ్వుద్దీపం,**
**చెప్పని నిజాలే నీ జీవితానికెంత భారం!**

హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 10

నాలుగు శాతం రాష్ట్రాన్ని ఏలే పైవర్గం,
నాలుగేసీట్లు గెలిచిన వారిదే పెత్తనం!
తమ రాజకీయం నీ బానిసత్వం. .!
తమ ధైర్యం బహుజనులు ఏకతాటిపై రారని అసలైన నమ్మకం
నీ ఓటుతో గెలిచి, నీ గుండెల్లో బహుజనుల మధ్య చిచ్చులు పెట్టి స్వార్థ పేచికలు !
పాపపు సొమ్ము తిన్నది నీ నోరు,
అందరికీ కనువిప్పు వారి తీర్పు!
కష్టం నీది – కాసుల కక్కుర్తి వారిది,
అధికారం వారికి – అంధకారం బహుజనులకి !
ఆధిపత్యపు జెండా నీ భుజం నీ భుజం నిండా
వాళ్ల మేలు కోసం రాత్రి బవలు నీవు అండదండ
కులం మతం పేర్లతో విడదీసే ప్రచండ
నీ మౌనం వల్లే వాళ్ల చేతికి అధికార జెండా ...!
ఓటుకు నోటు వద్దురా – నీ నోటికి వద్దని చెప్పురా !
దళితుడి గెలుపు – ధర్మ రహితుల పరాజయం!
బహుజన గెలుపు – దేశపు దిక్సూచి గమనం!
ఓటుతో భవిష్యత్తు తీర్చిదిద్దు – భావి భారత పౌరులకు ఆదర్శం
పార్టీ కాదు – వ్యక్తిని చూడు!
వర్గం కాదు – వాస్తవం నేడు!
నీ బిడ్డ గెలిస్తే – నీ ఊరి వెలుగు అవుతాడు!
నీ ఓటు – నీ అస్త్రం, నీ చేతిలో – మార్పు శాస్త్రం!
ఒక్కసారి నీ ఓటు నిజాయితీకి పెట్టు,
ఐదు సంవత్సరాల భవిష్యత్తు నీ పాదాల దగ్గరే!
నీతి, ధర్మం, చిత్తశుద్ధి – ఇవే నీ రాజకీయం కావాలి!
ఆ రోజు నీవు పాలకుడు – బానిస కాదు!
చుంచు కుమార్ నినాదమే ..!



"మేలుకో యువతా..! రాష్ట్రాన్ని ఏలుకో..!"
జెండా ఎగరాలి బహుజన గుండెల్లో,
ఒకటైన మన స్వరాలు ప్రతిధ్వనించాలి!
వేమన తాత్వికత, శ్రీశ్రీ అగ్ని పదజాలంతో
ఈ ఉద్యమం అగ్ని వానవలె వ్యాపించాలి!
మనమే పుడమిపై పెనుమార్పు,
మనమే తెరపై ఓ తెరలేపు! ఓటుకు నోటు వద్దు...!
మన తల్లిదండ్రులను తాకట్టు పెట్టొద్దు. .!
ఉచిత పథకాలు ఊరికే రావు. .!
నీ మీద ఇంత పైసల భారము ఉందో నీకు తెలిసేది లేదు. .?
ఓటే మార్గం – ఓటే నిజమైన ధర్మం
భవిష్యత్తే నడిపేది నీ చేతిలో నుంచే!
ఓటు బహుజనులకు వేస్తే
" మనమే రాజులం..!
ఓటు కాదని మళ్లీ మారుస్తే బానిసలం!"
– చుంచు కుమార్ ( సి కె )

# అమరుల త్యాగాలను స్మరించుకోవాలి



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

రామవరం ఏప్రిల్ 10 : కార్మిక వర్గంకోసం, పేద ప్రజలకోసం తమ జీవితాలను అంకితం చేసి పోరాడిన అమరవీరుల త్యాగాలు స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకోసం నేటితరం కమ్యూనిస్టు, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్ పాషా అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సెంటర్‌లో పునఃనిర్మించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక సభ్యుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దేవూరి శేషగిరిరావు విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. అంతకుముందు బుధవారం రాత్రి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు బందెల నర్సయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. తొలుత నేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ.. సింగరేణి ప్రధాన కార్యాలయంలో సాధారణ ఉద్యోగిగా జీవితం ప్రారంభించిన శేషగిరిరావు నాడు బ్రిటీష్ తెల్లదొరల దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలకు శ్రీకారం చుట్టారన్నారు. బొగ్గు గనుల్లో మహిళలు, పిల్లలతో పని చేయించే విధానాన్ని వ్యతిరేకించిన తొలితరం ఉద్యమకారుడు శేషగిరిరావు అని కొనియాడారు. కమ్యూనిస్టు పార్టీ పిలుపుతో ఈ ప్రాంతంలో బ్రిటీష్ దోరల నిరంకుష పాలనకు, రజాకార్ల దొపిడి వ్యవస్థ నిర్మూళన కోసం పోరాడిన ధీశాలి శేషగిరిరావు అని, అజ్ఞాత దళానికి నాయకత్వం వహించి పోరాడన్నారు. సింగరేణి, ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ పరిశ్రమల్లో 8 గంటల పని విధానం అమలు ఆయన పోరాట ఫలితమేనన్నారు. కార్మికవర్గం, ప్రజల కోసం పోరాడిన శేషగిరావుతోపాటు ఆయన సహచరులు రంగయ్య, పాపయ్యను అప్పటి రజాకార్లు బూర్గంపాడు ప్రాంతంలో కాల్చి చంపారన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు పార్టీ ఉద్యమాలకు ఆకర్షితులైన రుద్రంపూర్ ప్రాంతానికి చెందిన బందెల నర్సయ్య సీపీఐ, ఏఐటీయూసీలో రాష్ట్ర స్థాయికి ఎదిగారని, కొత్తగూడెం ప్రాంతాల్లో పార్టీ, యూనియన్ విస్తరణకు ఎనలేని కృషిచేశారన్నారు. గని కార్మిక ఉద్యమాలకు, అనేక ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించి ఎన్నో విజయాలు సాధించినట్లు తెలిపారు. సి హెచ్ పి ఎస్ జిల్లా నేతగా, రాష్ట్ర నాయకుడిగా దళిత వర్గ సంక్షేమం కోసం శక్తివంచన లేకుండా కృషి చేశారన్నారు. అలాంటి నేతను కొత్తగూడెం ప్రాంతం కోల్పోవడం బాధాకరమని, ఆయన ఆశయాల సాధనకు పార్టీ, ప్రజాసంఘాల నాయకులు కృషి చేయాలన్నారు.

వాసిరెడ్డి మురళి, గనిగళ్ల వీరస్వామి, తోట రాజు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, తాటి వెంకటేశ్వర్లు, డి.వెంకన్న, సరెడ్డి పుల్లారెడ్డి, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, జిల్లా సమితి సభ్యులు ధమాలపాటి శేషయ్య, వంగ వెంకట్, వట్టికొండ మల్లికార్జునరావు, కంచర్ల జమలయ్య, రమణ మూర్తి, భూక్యా శ్రీను, భూక్యా దస్రు, పోలుమూరిశ్రీనివాస్, లక్ష్మీపత్తి, జక్కుల రాములు, కుమారి హనుమత్ రావు, బరిగల సంపూర్ణ, ఫహీమ్, రత్న కుమారి, మునిగడపు వెంకటేశ్వర్లు, రామచందర్, వెంకటరమణ, మద్దెల శివకుమార్, సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు, అభిమానులు, బందెల నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

తెలంగాణ ఉద్యమంలో సిపిఐ పార్టీ నిర్ణయం తీసుకోక ముందునుండే తెలంగాణ ఉద్యమంలో బందెల నరసయ్య చురుగ్గా పాల్గొన్న వాడని, రుద్రంపూర్ జేఏసీతో ఆయనకున్న అనుబంధాన్ని తెలంగాణ ఉద్యమంలో ఆయన పాత్రను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. బందెల నరసయ్య పార్టీలకు అతీతంగా అందరితో ఉండేవాడని అలాంటి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సంకు బాపన అనుదీప్, జాగృతి నాయకులు బండారి సాగర్, ఎవరు యాకయ్య, ఆముదాల అనిల్, బావు సతీశ్, ఉమర్, ఫయాజ్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి : మాజీ విప్ రేగా కాంతారావు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 10 : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బీఆర్ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ మాజీ విప్ రేగా కాంతారావు పిలుపునిచ్చారు. గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు. ఈ 15 నెలల కాలంలో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు కర్రు కాల్చి వాత పెడతారని హెచ్చరించారు. అధికార మదంతో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడుతూ యధేచ్ఛగా దోపిడీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బహిరంగ సభకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సన్నాహక సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దిండిగల రాజేందర్, తోగరు రాజశేఖర్, కాపు సీతాలక్ష్మి, బాదావత్ శాంతి, వేల్పుల దామోదర్, సంకుబాపన అనుదీప్, కొట్టి వేంకటేశ్వర్‌రావు, మంతపురి రాజుగౌడ్, కిలారు నాగేశ్వర్ రావు, బట్టు మంజుల, బత్తుల



వీరయ్య, సింధు తపస్వి, టీబీజీకే ఎస్ రాష్ట్ర కార్యదర్శి కాపు కృష్ణ, అన్వర్ పాషా, మాధవీలత, నవతన్, మునీల, బత్తుల శ్రీను, హైమద్ పాల్గొన్నారు.

# వర్సిటీలో పీజీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానం : ఇంచార్జీ విసి ఆచార్య అప్పారావు

క్యాంపస్ :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రవ్యాప్తంగా స్విమ్స్, జేఎన్టీయూ వర్సిటీలలోని వివిధ పీజీ సైన్స్ కోర్సులతోపాటు, దాదాపుగా 17 విశ్వ విద్యాలయాలలో వివిధ పీజీ కోర్సులలో 2025-26 అకడమిక్ సంవత్సరానికి చేరే ఆసక్తి ఉన్న అభ్యర్థుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ పీజీ సెట్ చైర్మన్, ఎస్వీయూ ఇంచార్జ్ విసి ఆచార్య సిహెచ్ అప్పారావు పేర్కొన్నారు. గురువారం ఆయన విసి చాంబర్లో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఏపిపిజిసెట్ - 2025 నిర్వహణ బాధ్యతలను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి అప్పగించిన విషయం తెలిసిందేనని అన్నారు. ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో మార్చి 31 వ తేదీన ఏపిపిజిసెట్ - 2025 నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఏప్రిల్ 2వ తేదీన ఆన్లైన్ దరఖాస్తులు ఆరంభమైనాయని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షను తొలిసారిగా శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి ఏపిపిజిసెట్-2025 నిర్వహించే బాధ్యతను ఉన్నత విద్యామండలి అప్పగించిందని, ఈ సారి ఎం.ఏ, ఎం.కామ్, ఎం.ఎస్సీ వంటి పిజి కోర్సుల్లో విద్యార్థులు ఎక్కువగా చేరే విధంగా ప్రణాళికలు సిద్ధంగా చేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి వారి సిటీల అన్ని వర్సిటీలలో వివిధ పీజీ కోర్సులలో చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసేందుకు ఏప్రిల్ రెండవ తేదీ నుంచి ప్రక్రియ ప్రారంభమైందని వివరించారు. ఆసక్తి ఉన్న డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనలియర్, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వివిధ కోర్సులలో చేరేందుకు అర్హులన్నారు. దరఖాస్తులను విద్యార్థులు, అభ్యర్థులు ఎలాంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 2వ తేదీ నుంచి మే 5వ తేదీ వరకు ఓసీ విద్యార్థులు -850/- రూపాయలు, బిసి విద్యార్థులు - 750/- రూపాయలు, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు 650/- రూపాయల ఆన్లైన్ ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు విశ్వవిద్యాలయాలకు సంబంధించిన వివిధ కోర్సులు, ఆయా కోర్సులకు సంబంధించి రెగ్యులర్, సెల్ ఫైనాన్స్, మేనేజ్మెంట్ కోటాకు సంబంధించిన సీట్ల పూర్తి వివరాలతో వెబ్సైట్లో ఉ ంచడం జరిగిందని వివరించారు. ఏపీ పీజీ సెట్ కన్వీనర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ ఆచార్య సురేంద్రబాబు కొంగర మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే



పీజీ సెట్ ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఆరో సెమిస్టర్ పూర్తి అవగానే వివిధ పీజీ కోర్సుల్లో చేరేందుకు అర్హులన్నారు. దీనికి సంబంధించిన కోర్సులకు సంబంధించి ఎలిజిబిలిటీ క్రైటీరియా వివరాలను సమాచారం పూర్తిగా వెబ్సైట్లో అందుబాటులో ఉందని వెల్లడించారు. విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా మే 5వ తేదీ వరకు వివిధ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వివిధ రకాల అపరాధ రుసుముతో మే 5 వరకు అప్లై చేసుకునే అవకాశం వుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య వలన ఎన్నో ఉన్నతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయని సూచించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష 153 కోర్సుల్లో చేరడానికి 31 సబ్జెక్ట్స్ పరీక్షలను జూన్ 6 నుంచి 13 వరకు మూడు సెషన్స్ లలో నిర్వహిస్తారని,13 పాత జిల్లా కేంద్రాలను ఆధారంగా దాదాపు 35 పరీక్ష కేంద్రాలలో పరీక్ష జరుగుతుందని వివరించారు. రాష్ట్రంలోని 17 విశ్వవిద్యాలయాల్లో ఆర్ట్స్, కామర్స్, ఎడ్యుకేషన్, సైన్సెస్ లలో 30,534 సీట్లకు పిజిసెట్-2025 నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సారి అడ్మిషన్లలో పిజి కోర్సుల్లో విద్యార్థులు బాగా చేరుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో

# వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం



పాలకోడేరు :నివాస్ న్యూస్ ప్రతినిధి నేటి సమాజానికి దాతల సహకారం ఎంతో అవసరమని, పాలకోడేరు సహకార సంఘం దాతృత్వంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగారణి అన్నారు. ఇంటర్నేషనల్ కోపరేటివ్ ఇయర్ కార్యక్రమాల్లో భాగంగా పాలకోడేరు సహకార సంఘం సహకారంతో భీమవరం మదర్ నెస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్థానిక సొసైటీ వద్ద గురువారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా సహకార అధికారి ఎం.నాగరాజు, డిఎల్సిఒ వెంకటేశ్వరరావు, సొసైటీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి పివిఎల్ నరసింహరాజు కలెక్టర్ నాగరాణికి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోపరేటివ్ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. వైద్యం ఎంతో ఖరీదైందని, ఈ నేపథ్యంలో పాలకోడేరు సొసైటీ అందిస్తున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. జిల్లా సహకార అధికారి నాగరాజు మాట్లాడుతూ సొసైటీల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, దీనిలో భాగంగా శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం మదర్ నెస్ హాస్పిటల్ కో ఫౌండర్‌లు మానస శ్రావ్య, వంశీ శివరామరాజు, మహిళలు, చంటి పిల్లల వైద్య నిపుణులు మాధురి, సందీప్, చైతన్య వర్మ, గోకుల్ నాథ్ వైద్య సేవలు అందజేసి 200 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నాగరాణిని సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గోదావరి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కునదరాజు మురళీకృష్ణంరాజు, సొసైటీ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి నాగరాజు,

సర్పంచి ఇంజేటి మరియమ్మ లక్ష్మీపతి, నీటి సంఘం అధ్యక్షులు ఏడుకొండల రాజు, మోగల్లు బాబు, పాలకోడేరు క్షత్రియ సేవాసమితి, వాకర్స్ క్లబ్ సభ్యులు రాజా రాజశేఖర్‌రాజు, అర్జున్‌రాజు, గాదిరాజు కృష్ణంరాజు (హేచరీస్ బాబు), రామకృష్ణంరాజు, తహశీల్దార్ ఎన్.భారతి విజయలక్ష్మి, ఇఒపిఆర్‌డి రాంప్రసాద్, పంచాయతీ కార్యదర్శి బంగారు గోపి, నాయకులు బలరాం కృష్ణంరాజు, జి.సూర్యనారాయణరాజు, కమ్మిలి రాంబాబు, జి.రాంబాబు, పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలు సమస్యల్ని పరిష్కరించాలి

అనకాపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి ఈరోజు రాంబిల్లి మండలం, లోవ పాలం లో ఉపాధి హామీ కూలీలు సమస్యల్ని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జి దేవుడు నాయుడు, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు గత 9 వారాలుగా పనిచేస్తున్న నేటికీ వారికి డబ్బులు చెల్లించలేదని అన్నారు. రోజుకి 300 రూపాయలు కూలీ వస్తుందని చెప్పినా, ఎటువంటి మస్తార్ ప్లేస్ స్లిప్పు ఇవ్వకపోవడంతో ఎంత వస్తుందో మాకు తెలియడం లేదని అన్నారు. ఇన్ని వారాలపాటు కూలి డబ్బులు ఇవ్వకపోతే, మేము ఎలా బ్రతకాలి అని కూలీలు తమ ముందు వాపోతున్నారని అన్నారు. డిప్యూటీ సిఎం వన్ కళ్యాణ్ మా సమస్యలు వెంటనే పరిష్కరించండి అయ్యా అని నినాదాలు చేస్తూ మండు టెండలో నిరసన వ్యక్తం చేశారు. కుటుంబానికి సంవత్సరానికి, 150 రోజులు పని కల్పించాలని, రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే గతంలో వేసవి అలవాన్సు పెంచి ఇచ్చే వారిని, ప్రస్తుతం ఎటువంటి వేతనాలు పెంచలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారన్నారు .



# ప్రతీ నెల 9 10 తేదిలలోగర్భిణీలకు వైద్య పరిక్షలు

గణపవరం :నివాస్ న్యూస్ ప్రతినిధిగణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గర్భిణులకు ప్రతీ నెల 9 10 తేదిలలో ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వ హిస్తామని పిహెచ్ సి డాక్టర్ పి కిరణ్మయి చెప్పారు. గురువారం స్థానిక పిహెచ్ సిలో ప్రధాన మంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణీ మహిళలు నాలుగు సార్లు వైద్యపరిక్షలు చేసుకోవాలని అన్నారు. మంచి పోషక విలువలు కలిగిన పదార్థాలను తీసుకోవాలని ఐరన్ మాత్రలు కాల్షియం బిళ్ళలు వాడాలని అన్నారు. సాధరణ ప్రసవములు ప్రభుత్వ ఆసుపత్రిలో పోసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో 73మంది గర్భిణలకు వైద్యపరిక్షలు చేసి మందులు అందచేశారు. అంగన్వాడీ ద్వారాఅందించే పోషకాహారం



తీసుకోవాలని చెప్పారు. ఈకార్యక్రమంలో సిహెచ్ సి పద్మజ,స్టాఫ్ నర్సు,డి శిరోమణి, కెసుహాసిని ఆషాలు పాల్గొన్నారు.

# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్‌లో కాఫీ లేదా వాటర్ గ్లాస్‌తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్‌లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్‌ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్‌లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్‌స్టాగ్రామ్‌లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్‌కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్‌గా, కాన్ఫిడెంట్‌గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్‌లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?

మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్‌డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్‌నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్



డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్‌కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.



## నివాస్ న్యూస్ సినిమా

# చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.